RNI-TELTEL/2017/72695

25 జనవరి 2023

# శుభ తెలంగాణ

బుధవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :325

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఏం చేశారని మీకు ఓట్లు వేయాలి

అందరినీ మట్టికరిపిస్తాం... హ్యాట్రిక్ కొడతాం: మంత్రి కేటీఆర్

నారాయణపేట జిల్లాలో కేటీఆర్ పర్యటన

ప్రగతి నివేదన కార్యక్రమానికి హాజరు

ధరలు పెంచినందుకు మోదీ దేవుడయ్యాడా అంటూ ఆగ్రహం

పాలమూరుకు నీళ్లందించే బాధ్యత తమదేనని స్పష్టీకరణ



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఇవాళ నారాయణపేట జిల్లాలో పర్యటించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ప్రగతి నివేదన సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, బీజేపీపై ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..

## కేసీఆర్ పాలనలో రాష్ట్రం దివాలా

- ఒక్కో కుటుంబంపై రూ.6 లక్షల అప్పు మోపిండు: బండి సంజయ్
- మళ్లీ అధికారమిస్తే ఇంకో రూ.5 లక్షల కోట్ల అప్పు చేస్తడు
- కేసీఆర్ కుటుంబ ఆస్తులపై వైట్ పేపర్ రిలీజ్ చేయాలె
- జీవో 317తో టీచర్లకు ఇబ్బందులు..వారి సమస్యలు పరిష్కరించాలి
- లేకుంటే 30న ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తమని హెచ్చరిక
- అంబేద్కర్? పేరు పెట్టి కేసీఆర్ బర్త్‌డే రోజు సెక్రటేరియెట్‌ఓపెనింగా..?



మహబూబ్ నగర్, హైదరాబాద్ : కేసీఆర్ పాలనలో రాష్ట్రం దివాలా తీసిందని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ విమర్శించారు. ఇప్పటికే ఒక్కో కుటుంబంపై రూ.6 లక్షల అప్పు మోపారని, మళ్లీ అధికారమిస్తే ఇంకో ఐదు లక్షల కోట్ల అప్పు చేస్తారని మండిపడ్డారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం ఉదయం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో సంజయ్ మాట్లాడుతూ.. "సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే 2014కు ముందు ఆయన కుటుంబానికి ఉన్న ఆస్తులెన్ని? అధికారంలోకి వచ్చిన తర్వాత సంపాదించిన ఆస్తులెన్ని? అనే వివరాలపై రాబోయే అసెంబ్లీ సమావేశాలకు ముందే వైట్ పేపర్ విడుదల చేయాలె. 2014 నాటికి, ఇప్పటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, తెచ్చిన అప్పులు, వాటిని ఎలా ఖర్చు పెట్టారనే అంశాలపైనా శ్వేత పత్రం విడుదల చేయాలి" అని డిమాండ్ చేశారు.

**సెక్రటేరియెట్‌కు అంబేద్కర్ పేరు పెట్టి.. కేసీఆర్ పుట్టిన రోజున ఓపెనింగా?**

కొత్తగా నిర్మించిన సెక్రటేరియెట్‌కు అంబేద్కర్ పేరు పెట్టారని, కానీ అంబేద్కర్ పుట్టిన రోజున కాకుండా, కేసీఆర్ పుట్టిన రోజున ఎందుకు ఓపెన్ చేస్తున్నారో సమాధానం చెప్పాలని సంజయ్ డిమాండ్ చేశారు. "రాష్ట్రంలో లిక్కర్ ద్వారా ఏడాదికి రూ.40 వేల కోట్ల ఆదాయం వస్తోంది. లిక్కర్?పై ఒక్కో కుటుంబం నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.50 వేల ఆదాయం వస్తోంది. కానీ ప్రభుత్వం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.6 లక్షల అప్పు మిగిలింది" అని చెప్పారు. 22 నోటిఫికేషన్లు ఇచ్చి కేవలం 25 వేల ఉద్యోగాలను మాత్రమే భర్తీ చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం మూడు నెలల్లోనే 2.46 లక్షలకు

వివరాలు 2లో..

## యాదగిరీశుడి హుండీ ఆదాయం 1.84 కోట్లు



హైదరాబాద్(శుభ తెలంగాణ): యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి 20 రోజుల హుండీల ఆదాయం రూ.కోటిన్నర దాటింది. మంగళవారం కొండకింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో హుండీలను లెక్కించగా రూ.1,84,84,891 నగదు వచ్చిందని ఆలయ ఈవో ఎన్ గీత

వివరాలు 2లో..

## మరోసారి వాయిదాపడ్డ ఢిల్లీ మేయర్ ఎన్నిక



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఢిల్లీ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక మళ్లీ ఆగిపోయింది. మున్సిపల్ సమావేశంలో ఆప్, బీజేపీ కార్పొరేటర్ల ఆందోళనల మధ్య మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక మళ్లీ వాయిదా పడింది. నిజానికి జనవరి 6న మేయర్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నిక జరగాల్సి ఉండగా.. ఆప్, బీజేపీ కార్పొరేటర్ల గొడవ కారణంగా ఆ ప్రక్రియ ఇవాళ్టికి

వివరాలు 2లో..

## దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు

- ఇటీవల ఢిల్లీలో తరచుగా ప్రకంపనలు
- నేపాల్ లో భూకంపం
- రిక్టర్ స్కేలుపై 5.8 తీవ్రత నమోదు
- ఢిల్లీలో కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- భయాందోళనలకు గురైన ప్రజలు

వివరాలు 2లో..



## జులై లేదా ఆగస్టులో గ్రూప్ 3 ఎగ్జామ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): గ్రూప్ 3 ఎగ్జామ్‌ను జులై లేదా ఆగస్టులో నిర్వహిస్తామని టీఎస్‌పీఎస్సీ వెల్లడించింది. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తామని పేర్కొంది. వివిధ విభాగాల్లో 1,363 పోస్టులకు మంగ ళవారం రాత్రి 9 గంటల నుంచి అప్లి కేషన్ల ప్రక్రియను మొదలుపెట్టింది. వచ్చే నెల 23 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులను స్వీకరించనుంది. 105 కేటగిరీలుగా (పోస్ట్ కోడ్స్) ఆడిటర్, సీనియర్ ఆడిటర్, అసిస్టెంట్? ఆడిటర్, జూనియర్ ఆడిటర్, సీనియర్ అకౌం టెంట్, జూనియర్ అకౌంటెంట్, అకౌం టెంట్ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో జూనియర్ అసిస్టెం ట్ పోస్టులే 655 ఉన్నాయి.

## బీఆర్ఎస్ మలికేక.. ఫిబ్రవరి 17న పరేడ్‌గ్రౌండ్స్‌లో భారీ సభ



- తమిళనాడు, జర్ఖండ్ సీఎంలు స్టాలిన్, సొరేన్, బీహార్ డిప్యూటీ సీఎం తేజస్వీ రాక
- రెట్టించిన ఉత్సాహంతో రెండోసభ
- అన్ని భాషలు తెలిసిన ప్రజలు ఉంటారనే హైదరాబాద్ ఎంపిక
- 5న నాందేడ్‌లో బీఆర్ఎస్ ప్రతినిధులతో కేసీఆర్ సమావేశం
- జాతీయస్థాయిలో ప్రభావం చూపేలా సభలకు వ్యూహం
- అదే రోజు సచివాలయం ప్రారంభం
- ఉదయం 11.30-12.30 మధ్య ముహూర్తం
- సెక్రటేరియట్‌కు బీఆర్ అంబేద్కర్ పేరు ఖరారు
- బాబాసాహెబ్ మనుమడు ప్రకాశ్‌కూ ఆహ్వానం
- సచివాలయం పనులను పరిశీలించిన కేసీఆర్

వివరాలు 2లో..

## ఆ డాక్యుమెంటరీ గురించి తెలియదు

మోదీపై బీబీసీ డాక్యుమెంటరీ.. స్పందించిన అమెరికా



- భారత ప్రజాస్వామ్యం శక్తిమంతమైనదని వ్యాఖ్య
- రెండు దేశాల బంధాన్ని బలోపేతం చేసే అంశాల గురించే ఆలోచిస్తామని వెల్లడి

హైదరాబాద్(శుభ తెలంగాణ): :ప్రధాని నరేంద్ర మోదీపై బీబీసీ రూపొందించిన డాక్యుమెంటరీ తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. 2002లో గుజరాత్ లో జరిగిన అల్లర్లు, ఆ ఉదంతంలో నరేంద్ర మోదీ తీసుకున్న

వివరాలు 2లో..

## కలుషిత ఔషధాలపై తక్షణం చర్యలు తీసుకోవాలి

తయారీ కేంద్రాల తనిఖీ ప్రమాణాలను పెంచుకోవాలని సూచన

నకిలీ, ప్రమాణాల్లేని ఔషధాలను తొలగించాలన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ

తగిన అనుమతులతో విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచన



హైదరాబాద్(శుభ తెలంగాణ): కలుషిత ఔషధాలపై ప్రపంచ దేశాలు తక్షణం చర్యలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. కొన్ని దేశాల్లో కలుషిత దగ్గు, జలుబు మందు తాగిన చిన్నారులు పదుల సంఖ్యలో మరణించడంతో తాజా హెచ్చరికలు చేసింది. గాంబియా, ఇండోనేషియా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల్లో దగ్గు మందు తాగిన ఐదేళ్లలోపు 300 మంది

వివరాలు 2లో..

## బెంగుళూరులో కరెన్సీ వాన.. ఎగబడ్డ జనం



హైదరాబాద్(శుభ తెలంగాణ): బెంగుళూరులో నోట్ల వర్షం కురిసింది. కేఆర్ మార్కెట్ ప్రాంతంలో కరెన్సీ వాన పడింది. ఒక్కసారిగా నోట్ల వర్షం కురవడంతో జనం ఎగబడ్డారు. ఓ గుర్తుతెలియని వ్యక్తి బ్రిడ్జిపై నుంచి రూ.10 నోట్లను వెదజల్లాడు. దీంతో

వివరాలు 2లో..

## హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్



వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ):హైదరాబాద్‌లో గురువారం నుంచి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయే అవకాశంఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీచేసింది.

## ఈ నెల 28 నుంచి షర్మిల పాదయాత్ర



హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రజా ప్ర స్థాన యాత్రపై వైఎస్సార్టీపీ అధ్యక్షు రాలు వైఎస్ షర్మిల కీలక ప్రకటన చేశారు. ఈ నెల 28 నుంచి యాత్ర తిరిగి ప్రారంభించ నున్నట్లు చెప్పారు. పోలీసులు అనుమతి ఇచ్చి నా ఇవ్వకపోయినా.. ఎక్కడైతే పాదయాత్ర ఆగిందో.. అక్కడి నుంచే మొదలు పెడతానని స్పష్టం చేశారు. తన పాద యాత్ర కేసీఆర్ పాల నకు అంతిమ యాత్ర అవుతుందని షర్మిల అన్నారు. అన్నదాతలకు కేవలం రూ.5వేల రైతు

వివరాలు 2లో..

## ఆస్కార్ పోటీలో "నాటు నాటు"

ఆస్కార్ బరిలో తెలుగు పాట

నిన్న నామినేషన్ల ప్రకటన

బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో ఐదు పాటలకు చోటు

తుది జాబితాలో చోటు దక్కించుకున్న నాటు నాటు



హైదరాబాద్(శుభ తెలంగాణ): దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి తెరకె క్కించిన మూవీ అస్కార్ బరిలో నిలిచిం ది. చిత్రం నుంచి నాటు నాటు సాంగ్ బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో నామి నేట్ అయింది. 95వ అస్కార్ అవార్డు నామినేషన్స్‌లో నిలిచిన

వివరాలు 2లో..



## తెలంగాణలో 7 నుంచి 14 ఎంపీ స్థానాల్లో పోటీ

- వారాహి వాహనానికి కొండగట్టులో పూజలు
- నాచుపల్లిలో జనసేన తెలంగాణ నేతలతో పవన్ సమావేశం
- తెలంగాణలో పరిమిత రాజకీయాలు చేస్తామని వెల్లడి
- కనీసం 10 మంది జనసేన ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఉండాలని ఆకాంక్ష

వివరాలు 2లో..

హైదరాబాద్(శుభ తెలంగాణ): జనసేనాని పవన్ కల్యాణ్ కొండగట్టు అంజన్న క్షేత్రం లో తన వారాహి వాహనానికి పూజలు నిర్వహించిన అనం తరం జగిత్యాల జిల్లా నాచుపల్లిలో జనసేన తెలంగాణ కార్యకవర్గంతో

# బెంగుళూరులో కరెన్సీ వాన.. ఎగబడ్డ జనం

- మొదటి పేజీ తరువాయి
జనం నోట్లను పట్టుకునేందుకు గుమిగూడారు. దీంతో స్థానికంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కేఆర్ మార్కెట్ వద్ద సిర్సి సర్కిల్ ఫ్లై ఓవర్ పైనుంచి ఓ వ్యక్తి రూ. 10 నోట్లను ప్రజలపైకి విసిరేశాడు. ఆ నోట్లను అందుకునేందుకు కింద ఉన్న జనం పోటీలు పడ్డారు. బ్రిడ్జిపై అయితే వాహనాలు ఆపి మరీ డబ్బును ఇవ్వాలని వేడుకున్నారు. నోట్లు విసిరిన వ్యక్తి సూటుబూటు ధరించి మెడలో ఓ గోడ గడియారాన్ని తగిలించుకున్నాడు. చేతిలో సంచి పట్టుకుని రూ. 10 నోట్లను వెదజల్లాడు. ఆ వ్యక్తి నోట్లు విసిరేస్తుంటే కొందరు వీడియోలు తీశారు. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి భూప్రకంపనలు

దేశ రాజధాని ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో ఇవాళ భూప్రకంపనలు చోటుచేసు కున్నాయి. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించ డంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఈ మధ్యాహ్నం 2.28 గంటలకు నేపాల్ లో భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.8గా నమోదైంది. దాని ప్రభావంతోనే ఢిల్లీలో ప్రకంపనలు వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ (ఎన్సీఎస్)ను ఉటంకిస్తూ ఏఎన్ఐ వార్తాసంస్థ వెల్లడించింది. ఇటీవల ఢిల్లీ ప్రాంతంలో తరచుగా భూమి కంపిస్తోంది. జనవరి 5న ఆఫ్ఘనిస్థాన్ లో 5.9 తీవ్రతతో భూకంపం రాగా, ఢిల్లీలోనూ, జమ్మూ కశ్మీర్ లోనూ దాని ప్రభావం కనిపించింది. పాకిస్థాన్ సరిహద్దుల్లోనూ గతంలో భూకంపం సంభవించగా, భారత్ లోనూ ప్రకంపనలు వచ్చాయి.

# మరోసారి వాయిదాపడ్డ ఢిల్లీ మేయర్ ఎన్నిక

- మొదటి పేజీ తరువాయి
వాయిదా పడింది. ఈ రోజు మరోసారి మున్సిపల్ సమావేశం నిర్వహించగా.. మళ్లీ సేమ్ సీన్ రిపీటైంది. ఇరు పార్టీల కార్పొరేటర్ల ఆందోళనతో మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ప్రక్రియ వాయిదా పడింది. డిసెంబరు 4న ఢిల్లీ మున్సిపల్ ఎన్నికలు జరగగా, డిసెంబర్ 7న ఓట్ల లెక్కింపు పూర్తైంది. మొత్తం 250 స్థానాల్లో సభ్యులు పోటీకి దిగగా.. 134 వార్డుల్లో ఆప్, 104 వార్డుల్లో బీజేపీ గెలిచింది. కాంగ్రెస్ 9 స్థానాల్లో మాత్రమే విజయం సాధించింది. మేయర్ పదవి కోసం ఆప్ తరఫున షెల్లీ ఒబెరాయ్ పోటీ పడుతుండగా, బీజేపీ అభ్యర్థిగా రేఖా గుప్తా బరిలో నిలిచారు. ఆప్ బ్యాకప్ అభ్యర్థిగా అషు థాకూర్ పోటీలో ఉన్నారు.

# ఆస్కార్ పోటీలో "నాటు నాటు"

- మొదటి పేజీ తరువాయి
మూవీల జాబితాను ఆస్కార్ అవార్డుల కమిటీ ప్రక టించింది. . అయితే సినిమా ఉత్తమ దర్శకుడు, ఉత్తమ నటుడు విభాగాల్లోనూ పోటీపడుతుందని అంతా భావించారు. కానీ దర్శకుడు రాజమౌళి, నటులు జూ. ఎన్టీఆర్ రామ్ చరణ్ తేజ్ లకు తాజా ప్రకటనతో నిరాశకు గురయ్యారు. నాటు నాటు సాంగ్ ఇప్పటికే కాలిఫోర్నియా వేదికగా జరిగిన గోల్డెన్ గ్లోబ్ అవార్డ్స్‌లో బెస్ట్ ఒరిజినల్ కేటగిరీలో అవార్డును దక్కించుకుంది. రెండు రోజుల క్రితం జపాన్ 46వ అకాడమీ అవార్డ్స్‌లో అవుట్ స్టాండింగ్ ఫారిన్ ఫిల్మ్‌కేటగిరిలోనూ అవార్డుని దక్కించుకుంది. తాజాగా బెస్ట్ ఒరిజినల్ సాంగ్ కేటగిరీలో అస్కార్?కు నాటు నాటు నామినేట్ అయింది. మార్చి 12న లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరగనుంది. మూవీ దాదాపు రూ.400 కోట్లతో నిర్మించారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1200 కోట్లకు పైగా రాబట్టింది.

# ఈ నెల 28 నుంచి షర్మిల పాదయాత్ర

- మొదటి పేజీ తరువాయి
బంధు ఇస్తున్న కేసీఆర్.. గతంలో వైఎస్సార్ ఇచ్చిన రూ.30వేల లబ్ధిని ఆపేశారని షర్మిల మండిపడ్డారు. వైఎస్ తెచ్చిన ఆరోగ్య శ్రీ పథకానికి కేసీఆర్ తూట్లు పొడిచారని ఆరోపించారు. కేసీఆర్ 8ఏండ్ల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని షర్మిల ఆరోపించారు. వైఫల్యాలను ఎండగడుతూ, అవినీతిని ప్రశ్నిస్తున్నందుకే తనపై దాడులు చేయిస్తున్నారని అన్నారు. తనకు ప్రజల్లో వస్తున్న ఆదరణ చూడలేకనే తనపై దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. ప్రజల కోసం ఎన్ని దాడులనైనా భరిస్తానని షర్మిల స్పష్టం చేశారు.

# ఏం చేశారని మీకు ఓట్లు వేయాలి

- మొదటి పేజీ తరువాయి
పాలమూరు నుంచి ప్రధాని మోదీ పోటీ చేస్తారని బీజేపీ నేతలు అంటున్నారని, ఓవైపు ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలకు అన్యాయం చేస్తూ, ఏ ముఖం పెట్టుకుని పాలమూరులో ఓట్లు అడుగుతారని కేటీఆర్ మండిపడ్డారు. గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచినందుకు మోదీ దేవుడయ్యాడా? అంటూ విమర్శించారు. పాలమూరు ఎత్తిపోతలకు కేంద్రం ఆటంకాలు కలిగించినా, పనులు పూర్తిచేసి పాలమూరు రైతాంగానికి నీళ్లు అందించే బాధ్యత కేసీఆర్ సర్కారుదేనని పేర్కొన్నారు. అవసరమైతే న్యాయపోరాటాలు చేస్తామని, ప్రజాక్షేత్రంలోనూ తేల్చుకుంటామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అందరినీ మట్టికరిపించి, 2024లో కేంద్రంలోనూ అనుకూల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుందామని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణలోనూ హ్యాట్రిక్ సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. మతం పేరిట పంచాయితీ పెట్టే వారిని తిప్పికొడదామని అన్నారు.

# యాదగిరీశుడి హుండీ ఆదాయం 1.84 కోట్లు

- మొదటి పేజీ తరువాయి
తెలిపారు. దాంతోపాటు 144 గ్రాముల మిశ్రమ బంగారం, 2 కిలోల 850 గ్రాములు మిశ్రమ వెండి సమకూరినట్టు ఆమె పేర్కొన్నారు. ఎక్కువ మొత్తంలో విదేశీ కరెన్సీ వచ్చిందన్నారు.

# కేసీఆర్ పాలనలో రాష్ట్రం దివాలా

- మొదటి పేజీ తరువాయి
పైగా ఉద్యోగాలను భర్తీ చేసి అపాయింట్‌మెంట్ లెటర్లను ఇచ్చిందని గుర్తు చేశారు.

ప్రజలను దారి మళ్లించేందుకే బీఆర్ఎస్

తెలంగాణ ప్రజలను దారి మళ్లించేందుకు బీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని, కేంద్రాన్ని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని బండి సంజయ్ విమర్శించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ఎందుకు దివాలా తీయించారో సమాధానం చెప్పిన తర్వాత మిగతా అంశాలపై మాట్లాడాలని సవాల్ విసిరారు. జాతీయ పార్టీ పెట్టిన కేసీఆర్.. దేశానికి ఏం చేయబోతున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. జీవో 317తో టీచర్లు ఇంకా ఇబ్బంది పడుతున్నారని గుర్తు చేశారు. 30వ తేదీ లోపు ఆ సమస్యను పరిష్కరించి, బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే 30న ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని హెచ్చరించారు. సమావేశానికి పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, పార్లమెంటరీ బోర్డు సభ్యులు కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీ సోయం బాపూరావు, తమిళనాడు సహ ఇన్‌చార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు జి.వివేక్ వెంకటస్వామి, ఏపీ జితేందర్ రెడ్డి, గరికపాటి మోహన్ రావు, విజయశాంతి, ఈటల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు జి.ప్రేమేందర్ రెడ్డి, దుగ్యాల ప్రదీప్ కుమార్, బంగారు శ్రుతి హాజరయ్యారు.

**రాజ్యాంగ వ్యవస్థలను నీరుగారుస్తుండు**

రాజ్యాంగ వ్యవస్థలను కేసీఆర్ నీరుగారుస్తున్నారని బండి సంజయ్ విమర్శించారు. రాష్ట్ర గవర్నర్‌ను అవమానిస్తున్నారని, అసెంబ్లీకి ఆహ్వానించడం లేదని మండిపడ్డారు. అధికార వ్యవస్థను చెప్పుచేతుల్లో పెట్టుకొని తెలంగాణ ప్రజలతో ఆటలాడుతున్నారని ఫైరయ్యారు. చివరకు కోర్టు తీర్పులను కూడా ధిక్కరిస్తున్నారని విమర్శించారు. జాతీయత, జాతీయ భావం లేని పార్టీ బీఆర్ఎస్ అని, దేశభక్తితో జాతీయ భావంతో పనిచేసే పార్టీ బీజేపీ అని చెప్పారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించే పార్టీ బీజేపీనేనని అన్నారు. "బీఆర్ఎస్, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఏనాడూ దేశం కోసం ఆలోచించలేదు. ప్రజలను, దేశాన్ని ఏ విధంగా దోచుకుందామా? ఎలా మోసం చేద్దామా? అని కుట్రలు చేసే పార్టీలు" అని ఆరోపించారు. సీఎం కేసీఆర్ అధికారాన్ని కాపాడుకునేందుకు ఎంతటి నీచానికైనా పాల్పడతారని మండిపడ్డారు. కుటుంబాలను, వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేందుకు వెనుకాడరని, వీడియోలు, ఫొటోల పేరుతో దుష్ప్రచారం చేస్తూ బీజేపీ మైలేజీని తగ్గించే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు.

**ఉచిత విద్య, వైద్యం అందిస్తం**

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్య, వైద్యాన్ని అందిస్తామని బండి సంజయ్ ప్రకటించారు. పేదలకు ఇండ్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. పంట నష్టపోయిన రైతులకు ఫసల్ బీమా కింద పరిహారం చెల్లిస్తామని, ఈ హామీలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి ప్రజలకు నమ్మకం కలిగించాలని కేడర్‌కు సూ చించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రజాకార్, రాక్షస రాజ్యానికి చరమగీతం పాడి బీజేపీ ఆధ్వర్యంలో రామరాజ్య స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణలో 7 నుంచి 14 ఎంపీ స్థానాల్లో పోటీ

- మొదటి పేజీ తరువాయి
సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలకు సందేశం ఇచ్చే స్థాయిలో తాను లేనని, తెలంగాణ ప్రజల నుంచి నేర్చుకునే స్థాయిలో ఉన్నానని తెలిపారు. తెలంగాణ ప్రజల పోరాటాల నుంచి తాను స్ఫూర్తి పొందుతానని వివరించారు. తాను ఏపీలో చెప్పుతో కొడతానని అన్న మాటల వెనుక స్ఫూర్తి కలిగించింది తెలంగాణ గడ్డ అని పవన్ వెల్లడించారు. గతంలో బట్టలూడదీసి కొడతా అన్నది కూడా తెలంగాణ గడ్డపైనే అని తెలిపారు. "ఈ నేల పెట్టిన తిండి తిన్నాను... అది ఎక్కడికి పోతుంది... రక్తంలో ఇంకిపోయింది. నాదొక్కటే కోరిక... కనీసం పది మంది అయినా తెలంగాణ అసెంబ్లీలో జనసేన ఎమ్మెల్యేలు ఉండాలి" అని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఏదైనా సమస్యపై గొంతెత్తిన తర్వాత కూడా పరిష్కారం రాకపోతే వీధిపోరాటాలకు సిద్ధం కావాలని, అలాంటి వీధిపోరాటాలకు తాను సిద్ధమేనని అన్నారు. ఎందుకు వచ్చారని తెలంగాణ ప్రజలు అడిగితే, మేం మీ భుజం కాయడానికి వచ్చామని చెప్పాలని పార్టీ నేతలకు పవన్ పిలుపునిచ్చారు. అయితే, తెలంగాణలో తాము పరిమితస్థాయిలోనే పోటీ చేస్తామని వెల్లడించారు. 7 నుంచి 14 స్థానాల్లో పోటీ చేసినా, బలంగా పోటీ చేద్దామని అన్నారు. నేతలు ఎక్కడ పోటీ చేద్దామంటే అక్కడ పోటీ చేద్దాం... నేను ప్రతి నియోజకవర్గంలో తిరుగుతా అని పవన్ పేర్కొన్నారు. తెలంగాణలో తమతో ఎవరైనా పొత్తుకు వస్తే స్వాగతిస్తామని తెలిపారు. మంచి భావజాలం ఉన్న పార్టీలతోనే జనసేన పొత్తు ఉంటుందని స్పష్టం చేశారు. ఒక చిన్న ఉద్యోగానికే ఎన్నో టెస్టులు పెడతారని, నాయకత్వం వహించాలంటే ఇంకెన్ని పరీక్షలు ఎదుర్కోవాలి? కాలం పెట్టే పరీక్షలు ఎదుర్కోవడానికి నేను రెడీ అని పేర్కొన్నారు. చాలా విషయాల్లో తాను తగ్గి మాట్లాడుతున్నానని... భయపడి మాత్రం కాదని పవన్ వెల్లడించారు. తెలంగాణలో పరిమితులతో కూడిన ఆట ఆడుతున్నానని అన్నారు. ఏపీతో పోల్చితే తెలంగాణ బాగా అభివృద్ధి చెందిందని, ఏపీ తరహా నాయకత్వం తెలంగాణలో ఉండుంటే ఇంత అభివృద్ధి చెందేది కాదని అభిప్రాయపడ్డారు. బాబాయ్ ని చంపేవాళ్లు, న్యాయవ్యవస్థలను తిట్టేవాళ్లు, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచేవాళ్లు ఏపీలో ఉన్నారని పవన్ కల్యాణ్ పరోక్ష విమర్శలు చేశారు. ఏపీలో కులాల గీతల మధ్యన రాజకీయం చేయాల్సి ఉంటుందని, తనలాంటి వాడికి అది చాలా కష్టమైన పని అని వివరించారు.

# హైదరాబాద్‌కు ఎల్లో అలర్ట్

- మొదటి పేజీ తరువాయి
సుమారు 11 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశముందని తెలిపింది. ఈ మేరకు సిటీకి ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఈ నెల 26 నుంచి విపరీతంగా పొగమంచు కురిసే అవకాశం ఉందని, సిటీవాసులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ నాగరత్న మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా సికింద్రాబాద్, ఎల్బీనగర్, చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి జోన్లలో ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని పేర్కొన్నారు. పొగమంచు కారణంగా ఉదయం, సాయంత్రం ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక యాక్సిడెంట్లు జరిగే చాన్స్? ఉందని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని, పిల్లలు, పెద్దలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. బుధవారం15 డిగ్రీలు, గురువారం 12 డిగ్రీలు, శుక్రవారం 13 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.

# కుప్పకూలిన భారీ భవనం..భూకంపమే కారణమా..?

యూపీలోని లక్నోలో భారీ బిల్డింగ్ కుప్పకూలింది. వజీర్ హసంగంజ్ రోడ్?లో నాలుగు అంతస్తుల భవనం నేలమట్టం అయింది. ఈ భవనం శిథిలాల కింద దాదాపు 60 మంది దాకా చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మూడు మృతదేహాలను సహాయక బృందాలు వెలికితీశాయి. భవనం కుప్పకూలినట్లు సమాచారం అందుకున్న పోలీసులు, సహాయక సిబ్బంది సహాయక చర్యలను చేపట్టారు. ఇప్పటి వరకు ఏడుగురిని రక్షించి ఆసుపత్రికి తరలించారు. భవనంలో దాదాపు 35 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నాయని యూపీ డిప్యూటీ సీఎం బ్రజేష్ పాఠక్ తెలిపారు. మంగళవారం ఉత్తరాఖండ్ కేంద్రంగా ఢిల్లీ, ఎన్సీఆర్ చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో భూమి కంపించింది. రిక్టర్ స్కేలుపై 5.8గా నమోదైంది. ఈ తరుణంలో భవనం భూకంపం వల్లనే కుప్పకూలిందా లేక..బలహీనంగా ఉండి కుప్పకూలిందా అన్న దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.

# కలుషిత ఔషధాలపై తక్షణం చర్యలు తీసుకోవాలి

- మొదటి పేజీ తరువాయి
చిన్నారులు కిడ్నీలు దెబ్బతిని చనిపోయినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. గాంబియా, ఉజ్బెకిస్థాన్ లో మరణాలకు భారత్ కు చెందిన ఫార్మా కంపెనీల దగ్గు మందులు కారణమనే ఆరోపణలు రావడం తెలిసిందే.

ఈ దగ్గు మందులో అధిక మోతాదులో డైఎథిలీన్ గ్లైకాల్ ఉన్నట్టు గుర్తించడం గమనార్హం. ఈ కలుషితాలు ప్రమాదకర రసాయనాలు అని, కొద్ది మోతాదులో తీసుకున్నా ప్రాణానికి ప్రమాదం ఏర్పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ అంటోంది. "ఇవేమీ అరుదైన సంఘటనలు కాదు. ఔషధ సరఫరా చైన్ లో భాగంగా ఉన్న దేశాలు వెంటనే సమన్వయంతో కూడిన చర్యలు తీసుకోవాలి" అని కోరింది. "సభ్య దేశాలు తమ మార్కెట్లలో పంపిణీలో ఉన్న అన్ని ఔషధాలను తనిఖీ చేసి, ప్రమాణాల మేరకు లేని, కలుషిత ఉత్పత్తులను తొలగించాలి. విక్రయించే అన్ని ఉత్పత్తులు కూడా ఆయా నియంత్రణ సంస్థల నుంచి అనుమతులు తీసుకున్నవి అయి ఉండాలి. తయారీ కేంద్రాల తనిఖీలో ప్రమాణాలు మరింత మెరుగుపరచాలి" అని ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. ఈ మేరకు మొత్తం మూడు అలర్ట్ లు జారీ చేసింది.

# బీఆర్ఎస్ మలికేక.. ఫిబ్రవరి 17న పరేడ్‌గ్రౌండ్స్‌లో భారీ సభ

హైదరాబాద్, : భారత రాష్ట్ర సమితి దేశవ్యాప్త ప్రచారాస్త్రాన్ని వేగవంతం చేసింది. ఖమ్మంలో ఆవిర్భావ సభ విజయవంతం కావటంతో రెండో భారీ బహిరంగ సభ ఎంపికలో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు వ్యూహాత్మకంగా అడుగులు వేశారు. ఈసారి వేదికగా హైదరాబాద్‌ను ఎంచుకొన్నారు. నూతన సచివాలయం ప్రారంభించే ఫిబ్రవరి 17నే పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించనున్నారు. బీఆర్ఎస్‌గా ఆవిర్భవించిన తర్వాత మొట్టమొదటగా జరిగిన ఖమ్మం సభ దిగ్విజయంగా సాగింది. ముగ్గురు ముఖ్యమంత్రులు, ఒక మాజీ ముఖ్యమంత్రి, ఇతర జాతీయ నేతలు తరలివచ్చారు. ఆ సభలో బీజేపీ దుష్ట రాజకీయాలను ఎండగడుతూ బీఆర్ఎస్ ప్రజల్లోకి దూసుకెళ్లింది. మూడు, నాలుగు రాష్ట్రాలు.. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన అశేష జనం బీఆర్ఎస్ నినాదాలను మోసుకెళ్లారు. దీంతో బీఆర్ఎస్‌లో ఉత్సాహం రెట్టింపయ్యింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రచారాన్ని ఉద్ధృతం చేసేలా, బీజేపీని ఎండగట్టేందుకు అస్త్రశస్త్రాలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిద్ధం చేశారు. ఇందులో భాగంగానే రెండో భారీ బహిరంగ సభ ముహూర్తం పెట్టారు.

**ఈ సారి ఇద్దరు సీఎంల రాక**

ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల, జాతీయ స్థాయి నేతల రాకతో ఖమ్మం సభ ఉగ్రరూపం దాల్చింది. ఈ నేపథ్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే సభకు తమిళనాడు సీఎం స్టాలిన్, జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, బీహార్ సీఎం నితీశ్‌కుమార్ తరఫున ఆయన ప్రతినిధిగా జేడీయూ జాతీయ అధ్యక్షుడు లలన్ సింగ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ తదితర ముఖ్య నేతలు, వివిధ సంఘాలు, వర్గాల ప్రతినిధులు వస్తున్నారు. సచివాలయ ప్రారంభోత్సవం తర్వాత జరిగే సభలో వీరంతా పాల్గొంటారు.

**అందుకే హైదరాబాద్ ఎంపిక**

సీఎం కేసీఆర్ వ్యూహాత్మకంగా హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో రెండో భారీ బహిరంగ సభను నిర్వహించాలని తలపెట్టారు. హిందీతో పాటు ఉత్తరాది మాండలికాలను బాగా అర్థం చేసుకొనే ప్రజలు ఇక్కడ ఉంటారు. పైపెచ్చు తమిళనాడు, బీహార్, జార?ండ్ నుంచి వచ్చిన ప్రజలు హైదరాబాద్‌లోనే ఎక్కువగా ఉంటున్నారు. సభ ఇక్కడ పెట్టడం వల్ల ఆయా వర్గాల వారిని, ఆయా రాష్ట్రాల ప్రజలను ప్రభావితం చేయొచ్చన్నది సీఎం కేసీఆర్ ఆలోచనగా కనిపిస్తున్నది. మొట్టమొదటి సభ ఖమ్మంలో నిర్వహించటం వల్ల తెలుగు రాష్ట్రాలతోపాటు పక్కనే ఉన్న ఒడిశా, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా ప్రజలు, నాయకులు తరలివచ్చారు. ఇప్పుడు హైదరాబాద్‌లో సభ నిర్వహిస్తే.. ఇక్కడ నివసించే వివిధ రాష్ట్రాల ప్రజల సొంత ప్రాంతాల్లో బీఆర్ఎస్ పేరు వినపడేలా, ప్రజలు చర్చించేలా చేస్తున్నారు.

**స్వల్ప కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు**

ఇప్పటికే ఖమ్మం సభకు కేరళ సీఎం పినరాయి విజయన్ రాగా, ఇప్పుడు హైదరాబాద్ సభకు స్టాలిన్ వస్తున్నారు. ఏపీ ప్రజలు సొంతంగానే బీఆర్ఎస్‌ను ఆహ్వానిస్తున్నారు. కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి బీఆర్ఎస్‌తోనే సాగుతున్నారు. అంటే దాదాపు దక్షిణాదిలోని రాష్ట్రాలన్నింటిలో బీఆర్ఎస్ వెంట నడిచే సైన్యం సిద్ధమయినట్టే. ఖమ్మం సభకు ఢిల్లీ, పంజాబ్ సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, భగవంత్ సింగ్ మాన్‌తోపాటు ఉత్తరాది కీలక నేత, యూపీ మాజీ సీఎం అఖిలేశ్‌యాదవ్ కూడా వచ్చి వెళ్లారు. ఇప్పుడు హైదరాబాద్ సభకు మధ్య భారతంలోని హేమంత్ సోరెన్, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, బీహార్ సీఎం నితీశ్ కుమార్ ప్రతినిధిగా జేడీయూ జాతీయ అధ్యక్షుడు లలన్‌సింగ్, బీఆర్ అంబేద్కర్ మనుమడు ప్రకాశ్ అంబేద్కర్ రానున్నారు. అంటే ఉత్తర భారతం నుంచి కీలకమైన నేతల మద్దతు బీఆర్ఎస్‌కు లభించినట్టు అయ్యింది. దీన్నిబట్టి ఆయా ప్రాంతాల్లో ప్రచారానికి కీలకమైన ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యిందనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో త్వరలోనే భారీ బహిరంగ సభలు నిర్వహించేలా సీఎం కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. బీఆర్ఎస్‌ను విస్తరించే ప్రణాళికను ముమ్మరంగా అమలు చేయనున్నారు.

**నాందేడ్‌లో 5న సమావేశం**

ఫిబ్రవరి 5న మహారాష్ట్ర సరిహద్దు నాందేడ్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఆ సమావేశానికి సీఎం కేసీఆర్ హాజరుకానున్నారు. అక్కడ ఆయనతో వివిధ సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దీని కోసం ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న, చెన్నూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్కసుమన్ మంగళవారం నాందేడ్‌లో సీఎం సమావేశ ఏర్పాట్లను పరిశీలించారు.

## తొర్రూరు భక్త మార్కండేయ జయంతి పూజా కార్యక్రమం

## తొర్రూరు పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో

# జయంతి పూజా కార్యక్రమం



**తొర్రూర్ డివిజన్** :ఈరోజు భక్త మార్కండేయ జయంతి సందర్భంగా తొర్రూరు పద్మశాలి యువజన సంఘం ఆఫీసు నందు జరిగిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు అమరేందర్ ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ చిత్రపటానికి సభ్యులందరూ పూలమాలలు వేసి ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వన్నాల సాగర్, ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంకం సురేష్, కోశాధికారి చంద రాజు, మండల పొదుపు సంఘం అధ్యక్షులు గౌరీ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు బైరు లక్ష్మీనారాయణ, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రవీందర్, మాజీ అధ్యక్షులు పెండం ఉప్పలయ్య, సంఘం పెద్దలు చర్లపాలెం అధ్యక్షులు జిగిజర్ల శ్రీనివాస్, కొండ బత్తుల వీరయ్య, జిగిజర్ల ఈశ్వరయ్య, దాసరి శ్రీనివాస్, సంఘ పెద్దలు జంజిరాల మనోహర్, మార్గం ఉపేందర్ కొండ్లె ఉమేష్ గుండ ముత్తిలింగం, ఉపేందర్, పాము విజయ్, చింతకింది మధూకర్, పెండం విట్టలయ్య, చిలుకమారి శ్రీనివాస్, పొట్ట బత్తిని రమేష్, బాసాని శ్రీనివాస్, వెన్నెం వెంకట్, గట్టు కిరణ్, జుంజునూరి కేదారి, దేవులపల్లి సాయికిరణ్, వేముల రవీందర్, వేముల సాగర్, చిలకమర్రి అశోక్, గుండా శ్రీనివాస్, కోటా శ్రీనివాస్ గోనే రాజేందర్, లవిశెట్టి కవి, సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అడపిల్లలే అవనికి వెలుగు

- కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి. యాకయ్య
- అడపిల్లలే అవనికి వెలుగు అని కొమ్మనపల్లి ప్రధానోపాధ్యాయులు రాయి పెల్లి. యాకయ్య అన్నారు



**తొర్రూర్ డివిజన్** :కొమ్మనపల్లి ప్రాథమిక పాఠశాల లో జాతీయ బాలికదినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా పిల్లలు చేత బాలికలను కాపాడుకుందాం దేశాన్ని రక్షించుకుందాం అని ప్రతిజ్ఞ చేశారు

ప్రతి కుటుంబం లో ఒక ఆడపిల్ల ఉండాలని సమాజంలోని ప్రతి ఒక్కరు ఆడపిల్లల రక్షణ ను బాధ్యత గా తీసుకోవాలని అన్నారు

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాట్ల దామోదర్,చంద. రవీంద్ర కుమార్,సునీత,గమ్మి,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## తొర్రూరు వాసవి క్లబ్ లెజెండ్స్ నూతన కార్యవర్గ ఎన్నిక



**తొర్రూర్ డివిజన్** :తొర్రూరు పట్టణ వాసవి క్లబ్ లెజెండ్స్ 2023, 24 నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక శ్రీ వాసవి మాత దేవాలయంలో సోమవారం జరిగింది. వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్లు వంగపల్లి భరత్ కుమార్, బోనగిరి సురేష్, దారం నాగేశ్వరరావు, రీజియన్ చైర్మన్ ఉల్లి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వనమాల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా రేణిగుంట్ల ప్రసాద్, దొడ్డ రఘు, వెంపటి రమేష్, గుండా శ్రవణ్, చీదర ఉపేందర్, కోశాధికారి దొడ్డ వినయ్, ప్రధాన కార్యదర్శిగా నూనె మోహన్రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కజ్జం వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా బుద్ధ శేఖర్, పల్లెర్ల రమేష్, బి అజయ్, ఇమ్మడి రమేష్, గౌరవ సలహాదారులుగా దారం ప్రసాద్, బిజ్జాల శ్రీనివాస్ , తాటికొండ సదాశివరావు, మాడుగుల రామ్మూర్తి, గుమ్మడవెల్లి రమేష్ లు ఎన్నికైనారు.

## క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకే క్రీడా పోటీలు

- అమ్మాపురం ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ జెల్ల లక్ష్మీనారాయణ



**తొర్రూర్ డివిజన్** :క్రీడాకారుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని అమ్మాపురం ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపాల్ జెల్ల లక్ష్మీనారాయణ అన్నారు. ఈనెల 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అమ్మాపురం ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థిని విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం క్రీడాకారులను ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయ బృందం పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులకు కేవలం చదివే కాకుండా క్రీడలు, సంస్కృతిక అంశాలపై శిక్షణ ఇస్తున్నామని, క్రీడలు విద్యార్థి వ్యక్తిత్వ, వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, ఓటమి చెందిన వారు నిరుత్సాహపడకుండా విజయం కోసం మళ్లీ ప్రయత్నం చేయాలని సూచించారు. గెలుపొందిన వారు గర్వంతో ఉండకుండా తమ స్థానాన్ని కాపాడుకుంటూ.. మరింత ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేయాలని కోరారు. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ఈనెల 26న బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ముందస్తుగా విద్యార్థిని విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరన్న, సంపత్, శంకర్, రామస్వామి, లక్ష్మయ్య, మంజుల, రాజాబేగం, కళ్యాణి, సంగీత, వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టు రట్టు







- పరారీలో ప్రధాన సూత్రధారి
- ఏడుగురు నిందితులు అరెస్ట్, వీరిలో ఇద్దరు మహిళలు
- రాచకొండ సిటీ దేవేంద్ర సింగ్ చౌహాన్

**ఎల్బీనగర్** : నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టను ఎట్టకేలకు రాచకొండ పోలీసులు రట్టు చేశారు. తీగ లాగితే డొంక కదిలినట్లుగా ఎల్బీనగర్ ఎస్ఓటి టీం, చైతన్యపురి పోలీసులు నిర్వహించిన జాయింట్ ఆపరేషన్లో నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా పోలీసులకు చిక్కింది. ఈ ముఠాలోని ప్రధాన సూత్రధారుడు పరారీలో ఉండగా మరో ఏడుగురు ముఠా సభ్యులను పోలీసులు అదుపులోకి తీసుకొని మంగళవారం రిమాండుకు తరలించారు. వారి వద్ద నుంచి వివిధ యూనివర్సిటీలకు చెందిన ఫేక్ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ లోని రాచకొండ సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిపి దేవేంద్ర సింగ్ చౌహాన్ వివరాలు వెల్లడించారు. వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ద్వారకాపేట గ్రామానికి చెందిన ఆకుల రవి అవినాష్ అలియాస్ అజయ్ (33) వృత్తిరీత్యా ప్రైవేట్ ఉద్యోగి ప్రస్తుతం హైదరాబాద్ నగరంలో చింతల్ లో నివాసం ఉంటున్నాడు. ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేయడంలో మంచి నేర్పరి. ఈ క్రమంలో నల్గొండ జిల్లా రామన్నపేట మండలం కక్కిరేణి గ్రామానికి చెందిన చింతకాయల వెంకటేశ్వర్లు (51) రియల్ ఎస్టేట్ వ్యాపారి కొంతకాలం క్రితం విజ్ఞాన్ జూనియర్ కళాశాల పేరుతో రెండు బ్రాంచ్ లు నిర్వహించాడు. అయితే కొంతకాలంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. ఈ క్రమంలో రవి అవినష్ ఇతడికి పరిచయం ఏర్పడింది. తర్వాత ఇద్దరికీ నల్గొండ జిల్లా కొత్తపల్లి ఇనుపముళ్ళ గ్రామానికి చెందిన కొండ్రే నవిన్ కుమార్, రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఉప్పరపల్లికి చెందిన గండికోట జ్యోతి రెడ్డి (25), చైతన్యపురి లక్ష్మీ నగర్ కాలనీకి చెందిన పెద్దకోట్ల అభిలాష్ కుమార్ (25), నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలం అడ్లూరు గ్రామానికి చెందిన దిల్లీకంటి కళ్యాణ్ (23), నగరంలోని ఆసిఫ్ నగర్ ప్రాంతానికి చెందిన పస్కూరి విజయ్ కుమార్ (50)లు 8 మంది ఓ ముఠా సభ్యులుగా ఏర్పడి నకిలీ సర్టిఫికెట్లను తయారుతోపాటు క్రయవిక్రయాలకు క్రయవిక్రయాలకు పాల్పడినట్లు సిపి దేవేంద్ర సింగ్ చౌహాన్ వివరించారు.

**- ఒక్కొక్కరి నుంచి రెండు లక్షల నుంచి ఐదు లక్షల వరకు వసూలు**

ఈ మోటా సభ్యులు వందలాది మంది విద్యార్థుల వద్ద రెండు లక్షల నుండి 5 లక్షల వరకు వసూలు చేసి నక్లీ సర్టిఫికెట్లను విక్రయించారు. చైతన్యపురి పిఎస్ పరిధిలోని విశ్వాసనీయ సమాచారంతో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు ఈ ముఠా సభ్యుల ఆగడాలు వెలుగులోకి వచ్చాయని సిపి వెల్లడించారు దేశంలోనే వివిధ యూనివర్సిటీలకు చెందిన వెబ్ సైట్లను హ్యాక్ చేయడంతో పాటు ఫేక్ వెబ్సైట్లను రూపొందించి నక్లి సర్టిఫికెట్లు క్రయవిక్రయాలతో దాదాపు కోట్ల మేరకు దండుకున్నట్లు సిపి తెలిపారు. ఈ దర్యాప్తులో ఆకుల రవి అవినాష్ చింతకాయల వెంకటేశ్వర్లు కీలకంగా వ్యవహరించి చైన్ సిస్టం ద్వారా విద్యార్థులను ప్రలోభ పెట్టి కోట్లకు పడగలెత్తారని పేర్కొన్నారు. ఈ గ్యాంగ్ లో ప్రధాన సూత్రధారి ఆకుల రవి అవినాష్ పరారీలో ఉండగా మిగతా ఏడుగురు సభ్యుల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకొని భారీ స్థాయిలో నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇటువంటి ఫేక్ సర్టిఫికెట్ల తయారీ ముఠా పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సిపి సూచించారు. ఈ ముఠా సభ్యులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ సమావేశంలో డిసిపి కే మురళీధర్, ఎస్ఓటి ఏసిపి డి వెంకన్న, ఎల్బీనగర్ ఏసిపి శ్రీధర్ రెడ్డి, సిఐలు మధుసూదన్, సుధాకర్, సబ్ ఇన్స్పెక్టర్లు, వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తొర్రూర్ నగర భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూర్ డివిజన్** :నగర భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మంగళవారం డివిజన్ కేంద్రంలోని భవన నిర్మాణ సంఘం కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.సంఘ నూతన అధ్యక్షుడిగా బైస రమేష్,ప్రధాన కార్యదర్శిగా మార్క రుద్రయ్య, ఉపాధ్యక్షులుగా సోమ హరిప్రసాద్, సహాయ కార్యదర్శిగా వేముల మురళి, కోశాధికారిగా మార్క సాంబయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు బైస రమేష్, రుద్రయ్యలు మాట్లాడుతూ...

భవన నిర్మాణ రంగాన్ని నమ్ముకున్న భగీరథుని వారసులైన సగర కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.భవన నిర్మాణ కార్మికులుగా ,సెంట్రింగ్ కార్మికులుగా పనిచేస్తున్న సగర కులస్తులు పేదరికంలో మగ్గుతున్నారని తెలిపారు.వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భావన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా పొందేందుకు కార్మిక శాఖ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాలని కోరారు.కార్మికుడిగా పేరు నమోదై ఉండి పని ప్రదేశంలో ప్రమాదవశాత్తు చనిపోతే రూ. 6.30 లక్షలు, శాశ్వత అంగవైకల్యం సంభవిస్తే రూ.4 లక్షల బీమా అందుతుందని తెలిపారు. సాధారణ మరణానికి రూ.1.30 లక్షలు,ఇక 50 శా తం అంగవైకల్యం కలిగితే రూ.4 లక్షల చొప్పు న పరిహారం అందుతుందన్నారు. గాయాలపాలై దవాఖానలో చేరితే చికిత్సకు ఆర్థిక సాయం అందుతుందన్నారు.భవన కార్మికులకు తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఎకరా స్థలం కేటాయించి భవనం నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# స్నూకర్ వరల్డ్ ను ప్రారంభించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్.





కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో మంగళవారం స్నూకర్ వరల్డ్ ను ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాసేపు ప్రజా ప్రతినిధులతో ఆటలు ఆడారు. ప్రస్తుత మానసిక ఒత్తిడి జీవితంలో ఆటలు ఆడి ప్రశాంతత పొందాలని తెలిపారు. అనంతరం స్నూకర్ నిర్వాహకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కుమ్మరి యాదగిరి, రాందాస్, నరేష్ లు పోచారం భాస్కర్ రెడ్డిని, నాయకులను శాలువా పూలమాలతో ఘనంగా సన్మా నించారు. కార్యక్రమంలో బాన్సువాడ, పిట్లం మం డలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

# క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి



- తొర్రూర్ 1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము
- క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని తొర్రూరు మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ భూసాని రాము అన్నారు.

**తొర్రూర్ డివిజన్** : మంగళవారం డివిజన్ కేంద్రంలోని 1వ వార్డులోని శ్రీ వెంకటేశ్వర ఒకేషనల్ కళాశాలలో కబడ్డీ,ఖోఖో, క్రికెట్ క్రీడలను కళాశాల ప్రిన్సిపాల్ జె.రమేష్ తో కలిసి కౌన్సిలర్ ప్రారంభించారు.విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక,శారీరక ఆరోగ్యం సాధ్యమన్నారు.విద్యార్థి దశలోనే క్రీడల్లో పాల్గొనాలని కోరారు. క్రీడల్లో పాల్గొంటే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దక్కుతాయని పేర్కొన్నారు.ఎంచుకున్న రంగంలో రాణించేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్లు సాగర్, శ్రీనివాస్, ట్రైబల్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లకావత్ యాదగిరి నాయక్,స్థానిక నాయకులు నల్లపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి

**టేకులపల్లి:**కోయగూడెం ఉపరితల గనిలోని అధికారులకు అధికారుల సూపర్వైజర్లు కార్మికులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోయగూడెం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎమ్మెల్యే మంగళవారం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ప్రతి ఉద్యోగి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి ప్రమాదాలు కలుగకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌరబ్ సుమన్ డిప్యూటీ మేనేజర్ బ్రహ్మం రవికుమార్ ఇంజనీర్ నాగేష్ అశోక్ ఫిట్ సెక్రటరీ ఆర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఆటో కార్మికుడికి నివాళి, బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ.....

- జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్.



**తొర్రూర్ డివిజన్** :నేడు తొర్రూరు మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు దాసరి బాబు అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తొర్రూరు జడ్పీటీసీ - జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్. బాధిత కుటుంబానికి రైతు బంధు సమితి జిల్లా నాయకులు రామసహాయం కిషోర్ రెడ్డి గారితో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు గౌ. శ్రీ. ఎర్రబెల్లి దయాకర్ రావు గారితో మాట్లాడి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా సహాయం చేస్తానని తెలిపారు. వారితో సింగ్ విండో డైరెక్ట్ పాపి రెడ్డి, బారాస మండల నాయకులు రాయిశెట్టి వెంకన్న, గ్రామ సీనియర్ నాయకులు వేల్పుల వెంకట స్వామి, రమేష్, మంకాల మల్లేష్, సంపత్, కేసముద్రం, మరిపెడ బంగ్లా ఆటో యూనియన్ నాయకులు బందు మల్లేష్, వేల్పుల విష్ణు, నక్క లక్ష్మణ్, వెంకన్న, యాకయ్య, ప్రతాప్, రవి, వెంకన్న తదితరులు నాయకులతో పాటు పెద్ద ఎత్తున ఆటో యూనియన్ కార్మికులు నివాలర్పించారు.

## ప్రజాస్వామ్యంలో పత్రిక & ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర చాలా ముఖ్యం

- ప్రజాస్వామ్యంలో అనునిత్యం జరుగుతున్న ప్రతి పనిని ప్రజలకు పత్రిక%డ%ఎలక్ట్రాన్ మీడియా రూపకంగా చూపిస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా పాత్ర చాలా కీలకంగా పనిచేస్తుందని పెద్దవంగర మండల %దీ=వా% పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య తెలిపారు.



**తొర్రూర్ డివిజన్** : ఈరోజు %దీ=వా% మండల పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ పత్రిక,%ు+% 24 ఎలక్ట్రాన్ మీడియా మరియు డివిజన్ కానుక పత్రికల 2023 నూతన సంవత్సర క్యాలెండర్లను ఈదురు ఐలయ్య గారు ఆవిష్కరణ చేయడం జరిగిందని అన్నారు. తరువాత మాట్లాడుతూ సమాజంలో అనునిత్యం జరుగుతున్న పనిని పత్రిక రూపకంగా చూపిస్తున్న ఘనత కూడా ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియాదే కీలకమని తెలిపారు.ఈ క్యాలెండరు ను అన్ని హంగులతో కలర్ ఫుల్ గా ఏర్పాటు చేసిన యాజమాన్యన్ని అభిన ఒదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు .ముజీబ్, పెద్దవంగర గ్రామ పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి,ప్రధాన కార్యదర్శి రాంపాక నారాయణ,ప్రజాదర్బార్ రిపోటర్ యాసరపు భాస్కర్, 24 రిపోటర్ తాళ్లపెల్లి మల్లేష్, డివిజన్ కానుక రిపోటర్ రమేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపెల్లి సదానందం, గౌరవ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి,ప్రధాన కార్యక్రమం పానుగోతు బాలాజీ, నేటి నిజం రిపోటర్ సుధాగాని యాకయ్య,తీగరం మా జీ సర్పంచ్ తంగి పర్శరాములు,కోరిపల్లి గ్రామ పార్టీ కార్యదర్శి ఎడ్ల చిరంజీవి, కోరిపల్లి చైర్మన్ . యాకుబ్, నా యకు లు దండె రమేష్,రాయరావు స్వామి తదితరులు పాల్గొన్నారు...

# ఘనంగా జాతీయ బాలికా దినోత్సవం

- బాలికలతో కరాటే విన్యాసాలు చేసిన మంత్రి
- బాలికలందరికీ జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు
- బాలికల ఆత్మ రక్షణ, సంరక్షణ, సంక్షేమం, సమానత్వానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది
- బాలికల విద్య, వికాసం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోంది
- బాలికల పట్ల దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటోంది
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూర్ డివిజన్ :

☛జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మరియు గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు బాలికలతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్నారు.

☛పాలకుర్తి నియోజకవర్గం, చెన్నూరులో జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బాలికలతో కలిసి కరాటే విన్యాసాలు చేశారు.

☛బాలికలు ఆత్మ రక్షణ కోసం కరాటే ఉపయోగ పడుతుంది అన్నారు. బాలికలను అభినందించారు.

☛బాలికలకు జాతీయ బాలికా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

☛ఆడపిల్లలకు సమాజంలో సమాన అవకాశాలు, సమానత్వం, సంరక్షణ కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు.

☛బాలికల విద్యకు ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు.

☛దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రత్యేకంగా రెసిడెన్షియల్ విద్యాలయాలు ఏర్పాటు చేశారని తెలిపారు.

☛బాలికల రక్షణకు, బాలికల భ్రూణ హత్యల నివారణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

☛ఆడపిల్ల కడుపులో పడ్డప్పటి నుంచి పెద్దయి పెళ్లి చేసుకుని తల్లి అయ్యేవరకు ప్రతి దశలో అమ్మగా, అన్నగా, మేన మామగా తోడు ఉంటూ చేయుతనందిస్తోంది అన్నారు.

☛ఆడపిల్లలపై దాడులు చేసిన వారు, అమానుషంగా వ్యవహరించిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటుందని, వారి రక్షణకు షి - టీమ్స్, భరోసా కేంద్రాలు, సఖీ సెంటర్లు పెట్టీ అండగా నిలుస్తోంది అన్నారు.

☛మరోసారి బాలికలకు జాతీయ బాలికా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.







## ఐదు గుంటలకు10 గుంటలు ఇస్తా ఆరోపణలకు సిద్ధమా

- కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ పై తప్పుడు కేసులు పెట్టారు
- తన భూమి పక్క నుండి దారి ఇవ్వనందుకు కబ్జా చేశాడని ఆరోపణలు
- జనగామ జిల్లా డీసీసీ ప్రెసిడెంట్ జంగా రాఘవరెడ్డి







**వరంగల్** :కార్పొరేటర్ జక్కుల రవిపై భూ కబ్జా దారుడని అని వార్తలు రావడం బాధాకరం అని మాజీ డిసిసిబి చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆరోపిం చారు. మంగళవారం కాజీపేటలో ఏర్పడిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 63వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ భూకబ్జా చేశాడని కేసు నమోదు చేయడం ఇది హీనమైన చర్య అని దీని వెనకాల కుట్ర కోణం ఉందని అని తెలిపారు. తాను కొనుగోలు చేసిన ఏదైతే ఆరోపణలు సృష్టించి న 20 గుంటల భూమిలో తన ఐదు గుంటల భూమికి సంబంధించి సరై న పత్రాలు చూసుకొని భూమి కొను గోలు చేస్తే రవి భూకబ్జాదా రుడు ఎలా అవుతాడు అని అన్నారు

పోలీసులు కేసు పెట్టగానే భయపడి భూమి వదిలేయాలా? స్థానిక నాయ కులు భూ కబ్జాదారులు రాజకీయ పలుకుబడితో కాజీపేట చుట్టుప క్కల ప్రాంతాలలో భూ కబ్జాలు ఏ మేరకు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరిం చారురెవిన్యూ అధికారులకుడబ్బు లిస్తేనే ధరణి లోకి భూమి రికార్డ్ ఎ క్కుతుంది. పోరాడి పోరాడి తెచ్చు కున్న తెలంగాణలో జరుగుతున్న భూభాగోతం అని ఆయన ఆరోపిం చారు. రవి ఎదుగుదలను ఓర్వలేక కావాలని కొంతమంది కుట్ర పన్ను తున్నారని తెలిపారు ఎవరెన్ని కబ్జాలు చేశారో చర్చకు సిద్ధమా భూమి ఒకచోట సర్వే నెంబర్ మరో చోట ఉన్న రిజిస్ట్రేషన్ చేస్తున్నారు ఇది అధికారుల అండదండలతో పోలీస్ శాఖ నీడలో ఇలాంటి చర్య లకు పాల్పడుతుంటే ఏ ఒక్క నాయ కుడు కూడా స్పందించలేదని ఆరో పించారు. వేముల శ్రీనివాస్ పై కేసు మర్చిపోవడానికి జక్కుల రవి కేసు తెరమీదికి తెచ్చారు. నా భూమి ఒక సిఐ లాక్కుంటే ప్రశ్నించలేని పరిస్థితి ఎదుర్కొన్నానని ఆయన తెలిపారు. నాలాంటి వాళ్లకే ఇలాంటి పరిస్థి తు లు ఎదురైతే మరి సామాన్యుల పరి స్థితి ఏంటి. పోరాటాలు చేసి సాధించుకున్న భూములు బిఆరెస్ వాళ్ళు లాక్కుంటున్నారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా 24 ఎకరాలు కొట్టేయాలని బిఆరెస్ నాయకులు కుట్ర పన్నుతు న్నారని దీనికి కొనసాగించకుండా అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎ ప్పుడు ముందుంటుందని ఈ సం దర్భంగా ఆయన తెలిపారుజక్కుల రవి ముమ్మాటికీ నా శిష్యుడే కష్ట పడి డబ్బులు పోగు చూసుకొని ని జాయితీగా అతను భూమి కొనుగో లు చేశాడని తెలిపారుఅక్రమ కేసు పెట్టి ఆరోపణలు సృష్టించిన వ్యక్తుల సూటిగా చెబుతున్నా జక్కుల రవి భూకబ్జా చేశాడని నిరూపిస్తే తాను రాజకీయాలకు రాజీనామా చేస్తా నని ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి తెలిపారు. మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్ మాజీ మెట్టు గుట్ట చైర్మన్ కుర్ల మోహన్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రాజాలి, 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పోరేటర్ సందెల విజయ్, బైరి లింగమూర్తి, మహిళా కాంగ్రెస్ నా యకులు మహిళా కాంగ్రెస్ నాయ కురాలు ఉమా, శోభారాణి, అర్చన, మా లక్ష్మి, అనిత రెడ్డి, రేణుక రజిని, రమాదేవి, నీలక్క తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అంబేద్కర్ గౌరవించాలి



జనవరి 26న నా నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను గౌరవించాలి అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేయాలి 74వ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన సందర్భంగా దేశవ్యాప్తంగా జరగబోయే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ కార్యాలయంలో మరియు ప్రైవేటు సంస్థల వద్ద జెండా ఎగరవేసే ప్రతి చోట భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తన మేధస్సుతో మన దేశ రాజ్యాంగాన్ని అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా అతిపెద్ద దృఢమైన రాజ్యాంగం అందించారు భారత ప్రజాస్వామ్య వాదం లౌకిక రాజ్యాంగం భారతదేశ%శీ% ప్రకటించుకునేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మరోమారు గుర్తు చేసుకుంటూ అధికారులు అన అధికారులు యువజన సంఘాల నాయకులకు మిత్రులకు తెలియజేస్తున్నాం ఆదర్శ యువజన సంఘం అధ్యక్షులు చింత రమేష్ తెలిపారు.

## కొడకండ్లలో ఘనంగా మార్కండేయ మహర్షి జయంతి.



జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలి సంఘం.అధ్యక్షులు పసునూరి.నవీన్ కుమార్ అందరికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని పూజిస్తూ ఘనంగా మార్కండయుని జయంతి చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి దోర్నం.ప్రభాకర్,ముఖ్య అతిథిగా సర్పంచ్ పసునూరి.మధుసూధన్,మాజీ అధ్యక్షులు మాసురం.మోహన్,పసునూరి.రాజు, వనం.ఉప్పలయ్య, మసురం.వెంకన్న, మసురం. పెద్ద రమేష్,ఉపాధ్యక్షులు కోట.సోమనర్శయ్య, చెన్న.ఉపేందర్, మసురం.రవీందర్,కోశాధికారి పొన్నం.వెంకన్న,కార్యవర్గ సభ్యులు దాసరి.మధుసూధన్, దుస్స.వెంకన్న,రాపోలు.బుచ్చిరాములు, మసురం.గణేష్,చిదిరాల.నరేష్,రాపోలు.స్వామి, దోర్నం.సోమయ్య, మసురం.శ్రీను,కస్తూరి.మధు తదితరులు పాల్గొన్నారు.

## దశల వారిగా డివిజన్ అభివృద్ధి లక్ష్యం

- కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్** : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీలో జరుగుతున్న నూతన సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కల్లెం నవజీవన్ రెడ్డి, అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటి ముందు రోడ్డుపై ఉన్న ర్యాంపులను తొలగించి వాల్ నుండి వాల్ వరకు అహలాదకరంగా కనిపించేలా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ దామోదర్ రావు, ఏఈ నరేంద్ర తేజ, సూర్య నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్తు విలేఖరి కుటుంబానికి ఇవ్వాలి



- టీఎస్ జెఏ క్యాలెండర్ ఆవిష్కరణ
- తెలంగాణ స్టేట్ జర్నలిస్టుల అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు
- జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు నిరంతరం పోరాటం
- వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్
- జర్నలిస్టులకు మా సపోర్టు ఎప్పుడూ ఉంటుంది
- సిపిఐ రాష్ట్ర నాయకురాలు అనంతుల మల్లీశ్వరి , జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు




సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాష్ట్రంలో మీడియా రంగంలో కొనసాగుతున్న జర్నలిస్టులందరికీ ప్రభుత్వం ఉచిత విద్యుత్ ఇవ్వాలని రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకురాలు అనంతుల మల్లేశ్వరి జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారికి మా పార్టీ సపోర్టు ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల బాలాజీ గ్రాండ్ హోటల్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ అసోసియేషన్ ఏర్పడిన నాటినుండి అంచలంచెలుగా ఎదుగుతూ ఈనాడు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూ అన్ని జిల్లాలలో కమిటీలు వేసుకొని కృత నిశ్చయంతో పనిచేస్తుందని వివరించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం పాటుపడేంతవరకు తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక వార్డు కౌన్సిలర్ కెక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులు ఎలాంటి వేతనాలు లేకుండా ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా నడుచుకుంటూ సేవలు చేస్తున్నారని అలాంటి వారిని ప్రభుత్వం గుర్తిస్తే మంచిదని తెలిపారు.మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సూర్యాపేట శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు చాలామంది జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించారని ఇందిరమ్మ పేరు మీద ఇల్లు కట్టించారని గుర్తు చేశారు.అప్పటి కాలంలో కొందరి పేర్లు మిస్ కావడం విచారకరమని తెలిపారు.రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ధూపాటి శ్యాంబాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో టిఎస్ జేఏ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దుర్గం బాలు రాష్ట్ర ప్రచార కార్యదర్శి గట్టి గుండ్ల రాము రాష్ట్ర గౌరవ సలహాదారులు మానుకొండ రాము రాష్ట్ర న్యాయ సలహాదారులు కె రామకృష్ణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాయిని రమేష్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు నాగబాబు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చిలుకల చిరంజీవి ఉమ్మడి నల్లగొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొరివి సతీష్ యాదవ్ ప్రధాన కార్యదర్శి గొట్టే నాగరాజు యాదవ్ సహాయ కార్యదర్శి మామిడి సైదయ్య ఇతర జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు అసోసియేషన్ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూదాన్ భూమిలో గుడిసెలు...!

## కమ్యూనిస్టులు పేదల ఇళ్ల స్థలాల కొరకు భూపోరాటం



రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు పరిధిలోని రావి నారాయణ రెడ్డి కాలనీలో సర్వే నెంబర్ 215 నుండి 224 వరకు ప్రభుత్వ భూమిలో వేలాదిగా వెలిసిన గుడిసెలు....

కమ్యూనిస్టుల రాష్ట్ర కార్యదర్శి రవీంద్రచారి మాట్లాడుతూ సర్వేనెంబర్ 214 నుండి 225 వరకు భూదాన్ భూమి మీద కావాలని అధికారులు ఎమ్మార్వో తప్పుదోవ పట్టిస్తున్నారు అని ప్రజలకు తెలుసు ఇది ప్రభుత్వ భూమి కాదని భూదాన్ భూమి అని రవీంద్రచారి అన్నారు. ఇండ్ల స్థలాలు లేక హైదరాబాద్లో కూలి నాలి చేసుకునే నిరుపేద కుటుంబాలు గత 20 సంవత్సరాల నుండి ఇల్లు లేకుండా ఉన్నారు రవీంద్ర చారి తెలిపారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని ఇంతవరకు కేసీఆర్ ఇవ్వలేదని రంగారెడ్డి జిల్లాలో 1,85,000 మంది పేదవాళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఆన్లైన్ అప్లై చేశారని రవీంద్ర చారి అన్నారు. ఇప్పటివరకు ఈ భూమిలో మూడువేల గుడిసెలు వేసామని నిరుపేద కుటుంబాలు రంగారెడ్డి జిల్లా నుండి చాలామంది వస్తున్నారని కమ్యూనిస్టు రాష్ట్ర కార్యదర్శి రవీంద్రచారి తెలిపారు. మాకు సిపిఎం పార్టీ మద్దతు ఇవ్వడం జరిగిందని రవీంద్రచారి అన్నారు. ఈ భూమికోసం భూపోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని పోలీసులు మాపై తిరగబడ్డ లాంటి చర్యలకు పాల్పడ్డ ఇక్కడి నుండి వెళ్లే ప్రసక్తే లేదని అన్నారు. గతంలో పోలీస్ వాళ్ళు రాకుండా హైకోర్టు స్టే ఇచ్చిందని రవీంద్ర చారి తెలిపారు. గుడిసెలు వేసామని మా పేద ప్రజలు 6000 మంది దాకా ఇక్కడికి చేరుకున్నారని రేపటి వరకు ఇంకా ఎక్కువ కావచ్చు ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గుడిసెలు వేసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము అని రవీంద్ర చారి తెలిపారు. ఈ భూ పోరాటంలో మరి కొంతమంది సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు లేని నిరుపేద కుటుంబాలు పాల్గొన్నారు.



## రోడ్డు తరవాత, ముందు తాత్కాలికంగానైనా బాగు చేయించండి.

- జిహెచ్ఎంసీ కమిషనర్ కి సీపీఐ నాయకుల వినతి.




**కుత్బుల్లాపూర్** : గాజులరామారం డివిజన్ రావినారాయన రెడ్డి నగర్ లోని రోడ్డు పాడై నెలలు గడుస్తున్నా అనేక సార్లు స్థానిక డిప్యూటీ కమిషనర్ కి,ఎమ్మెల్యే కి,జోనల్ కమిషనర్ కి,కలెక్టరేట్ లో ప్రజావాణిలో వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ చేస్తాం అని చెప్పడమే కానీ చెయ్యట్లేదని కావున మీరైనా కనీసం కొత్త రోడ్డు కాకున్నావెంటనే తాత్కాలిక మరమ్మతులు చేయించి ప్రజల ఇబ్బందులు తీర్చాలని అబిడ్స్ లోని కమీషనర్ కార్యాలయంలో కమిషనర్ లేక పోవడం వల్ల కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఇక ఇక్కడ కూడా తీర్చకుంటే కోర్టులో అన్ని వినతిపత్రాలతో ప్రజావాజ్యం వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉమా మహేశ్ మండల నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.25

## టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శినర్సారెడ్డి భూపతిరెడ్డిని కలిసిన నూతన కమిటీ నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులు....

**కుత్బుల్లాపూర్** :సూరారం నాయీ బ్రాహ్మణ నూతన కమిటీ సభ్యులు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పల్నాటి శివకుమార్ నాయి,వైస్ ప్రెసిడెంట్ నరేశ్ నాయి,జనరల్ సెక్రెటరీ బాలవీర్ నాయి,కోశాధికారి వెంకటేష్ నాయి,ప్రవీణ్ నాయి,సత్యనారాయణ నాయి,మధు నాయి,కేశవనాయి,మహేశ్ నాయి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com